పత్రికాప్రకటన కాకినాడ,డిసెంబరు,12, 2017

## యస్.సి., యస్.టి.,ల సమస్యల పరిష్కారంలో ఆంధ్ర రాష్ట్రం ముందంజ

--యస్.సి.,యస్.టి. కమిషన్ ఛైర్మన్ కారెం శివాజి

కాకినాడ,12,2017 ః- దళిత,గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర యస్.సి. యస్.టి. కమిషన్ ఛైర్మన్ కారెం శివాజి అన్నారు. మంగళవారం నాడు స్థానిక రోడ్లు,భవనాలశాఖ అతిథి గృహంలో యస్.సి.,యస్.టి. అసోసియేషన్లు, సంస్థలు, యస్.సి.,యస్.టి. వర్గాల చెందిన ప్రజల నుండి వివిధ సమస్యలపై ఛైర్మెన్ కారెం శివాజి ఫిర్యాదులు,వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత,గిరిజనుల సమస్యల పరిష్కరానికి పూర్తి న్యాయం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దళిత,గిరిజనుల ఆర్ధికాభివృద్ధి, ఆత్మగౌరవమే ధేయ్యంగా పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. గత 6 నెలలుగా రాష్ట్రంలోని యస్.సి.,యస్.టి.లకు చెందిన వివిధ సమస్యలకు సంబంధించి 8 వేల ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. వాటిని సత్వర పరిష్కారం కొరకు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందని వీటిలో 80 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఇందులో ముఖ్యంలో కుల వివక్షత, పలు ధూషణలు, రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ అమలు గురించి, పదోన్నతులకు సంబంధించిన ధరఖాస్తులు ఉన్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయలను సందర్శించడం జరిగిందని, యస్.సి.,యస్.టి. విద్యార్ధుల యొక్క స్థితిగతులను అధ్యయనం చేయడం జరుగుతోందన్నారు. దళిత, గిరిజన విద్యార్ధులకు స్కాలర్షిప్పులు మెస్ చార్జిలు, ట్యూషన్ ఫీజులు సరైన సమయానికి అందేటట్లు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యస్.సి., యస్.టి.ల సంక్షేమానికి కేటాయించిన యస్.సి., యస్.టి. సబ్ ప్లాన్ నిధులు ఎంత వరకు ఖర్చు అవుతున్నాయో కూడా నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ శాఖలకు కేటాయించిన యస్.సి.,యస్.టి. నిధులు మార్చి నెలలోగా ఖర్చు చేయకుంటే, సంబంధిత అధికారులపై ప్రభుత్వానికి కమిషన్ నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఐ.టి.డి.ఏ. పరిధిలోని గిరిజన సంక్షేమం కోసం, ఖర్చు చేసిన నిధులు, రోడ్లు డ్రైయిన్లు అన్ని సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. దళిత,గిరిజనులకు ధృవపత్రాల జారీలో పలుచోట్ల ఇబ్బందులు పడుతున్నారని, వారికి బ్యాంకు రుణాలు ఇవ్వడంలో కొన్ని ప్రాంతాలలో బ్యాంకర్లు సహకరించడం పోవడంపై యస్.సి.,యస్.టి., కమిషన్ దృష్టి సారిస్తుందన్నారు. ఇటువంటి సమస్యల పరిష్కారానికి త్వరలో బ్యాంకర్లతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. దేవాదాయశాఖలో దళిత, గిరిజనులకు అన్యాయం జరుగుతుందని, త్వరలో సమావేశం నిర్వహించి, సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పధకాలు దేశంలోనే నెంబర్ వన్గా గుర్తించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆయన అభినందనలు తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు చూస్తున్నాయన్నారు. దళిత, గిరిజనుల సమస్యల పరిష్కారం కొరకు యస్.సి.,యస్.టి., కమిషన్ దృష్టికి నిర్భయంగా వారి సమస్యలు తీసుకురావచ్చని, ప్రత్యేకంగా దళిత,గిరిజన సంక్షేమం కోసమే ఈ కమీషన్ ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఛైర్మన్ కారెం శివాజి అన్నారు.

( సమాచార శాఖ చే జారీ చేయడమైనది)